## దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

# కుమ్మరి చెక్రం

వాన సద్దుమనిగింది. కొండాకోన, చెట్టూపుట్టా వానలో తడిసి చలికి గడగడా వణకతా ఎప్పుడెప్పుడు పొద్దు మొలిస్తిందాని ఎగుమల్లుకోని వుండాయి.

రాత్రంతా మేల్కోని వున్నందు వల్ల దీపాల ముఖాలు నిద్దరలేక వాడిపోయినాయి. అయినా కతలు చెప్పుకుంటా వుషారుగానే వున్నాయి.


''మాపటేల రెండు పదునుల వాన కురిసింది. పొద్దుగూకింది. చీకటిని ఆకాశం కాటుక దిద్దుకునింది. చుక్కలు పూసినాయి. మల్లా మబ్బులొచ్చి వాలినాయి. వాన నీటి కురులు విదిలించి గలగలా ఆడింది. పలపలా పాట పాడింది. కొంచేపట్లో కోడి కూస్తుంది. ఆపైన పొద్దు మొలిస్తుంది. నిప్పులు చిమ్ముతా ఎండ కాస్తుంది. ఈ కాలచెక్రాన్ని ఇట్లా ఎవరు తిప్పుతున్నట్టు? ఏమాకత?'' అని అడిగింది రాశింటి దీపం.

''కాలచెక్రాన్ని తిప్పేది కుమ్మరోడు. చావు పుట్టుకలు కావడి కుండలు. బంకమన్నుని మెత్తగా తొక్కి ముద్దచేసి, కాలచెక్రాన్ని గిరగిరా తిప్పుతా ఒక్కొక్క కుండకీ ఊపిరి పోస్తాడు'' అని చెప్పింది కుమ్మరింటి దీపం.

''కాలచెక్రాన్ని కుమ్మరోడు తిప్పడమేంటి? ఇచ్చిత్తరంగా!'' అనింది రాశింటి దీపం.

''నీకు ఆ ఇచ్చిత్తరమేంటో తెలియాలంటే కుమ్మరి చెక్రం కత చెప్తాను. వింటావా?'' అని అడిగింది కుమ్మరింటి దీపం.

''కత చెప్తానంటే ఎందుకు వినను? కత చెప్తే మనసు పరిమ



కసురుకునింది ఉత్తీత.

గొడ్డలి బుజానేసుకోని అడివిలోకి పొయినాడు కుమ్మరోడు. అడివంతా తిరిగి చెక్రం అరువు చేసుకునేదానికి సరిగ్గా సరిపొయ్యే చెట్టునొకదాన్ని ఎంచుకోని గొడ్డలితో పొటుక్కు పొటుక్కుమని నరకతా వున్నేడు.

ఇంతలో,

''ఎవ్రురా ఆడ చెట్టు నరకతా వుండేది. అత్తిరి బన్నా జముకుల సిద్దా!'' అని అరస్తా మోడాల్ని బుజానేసుకోని ఆకాశమ్మ పైనుంచి దిగొచ్చింది.

''నేను కుమ్మరోడ్ని తల్లీ! చెక్రం అరువు చేసుకునేదానికి చెట్టుని నరుక్కుంటా వుండాను. రైతు కూడు వొండుకునేదానికి కుండలు అరువు చెయ్యల్ల'' అన్నేడు కుమ్మరోడు.

''ఈ అడివి నాది. ఈ చెట్టు నాది. ఈ పుట్ట నాది. ఈ గుట్ట నాది. ఆ కొండ నాది. ఆ కోన నాది.

## బ్యాడ్‌లక్

కరణ్ జోహార్ అంటే బాలీవుడ్‌లో పెద్ద క్రేజ్. ఆయన తీసే సినిమాలో నటించాలని అందరికీ ఆశ. జోహార్ తీస్తున్న 'కల్' సినిమాలో హీరోయిన్‌గా మొదట ప్రియాంకా చోప్రాని అనుకున్నాడు. కాని డేట్స్ కుదరలేదు. తరువాత ఇషా కొప్పికర్‌ని డిసైడ్ చేశాడు. ఇషాకి సంతోషం పొంగిపోయి ఫ్రెండ్స్‌కి పార్టీలు కూడా ఇచ్చేసింది. తరువాత పేరు మారిపోయి ఇషా డియోల్ ఛాన్స్ కొట్టేసింది. ఆమె తల్లి హేమమాలిని పవర్‌ఫుల్ లాబీయింగ్, సిఫార్సుల వల్లే కూతురికి ఆ అవకాశం వచ్చిందని వేరే చెప్పనక్కరలేదు కదా! కొప్పికర్‌కి మాత్రం బ్యాడ్‌లక్ మిగిలింది.

నా అనుమతి లేకుండా చెట్టు నరకగూడదు. ఈ చెట్లు వుండబట్టే వానలు కురస్తా వుండాయి. వంకలు దొల్లతా వుండాయి. అక్షులు పక్షులు రెక్కాడించుకుంటా బతకతా వుండాయి. పురుగు పుట్రా కాయాగసురు కొరికి కడుపు నింపుకుంటా వుండాయి'' అనింది ఆకాశమ్మ.

''మరైతే ఇప్పుడు నేను ఏవిధంగా చెక్రాన్ని అరువు చేసుకునేది? చెక్రమిండ కుండలెట్టా చేసేది?'' అని అడిగినాడు కుమ్మరోడు.

''దానికి ఒక ఉపాయం వుంది. నాకు ఇద్దరు బిడ్డలు. పెద్దోడి పేరు సూరన్న. చిన్నోడి పేరు చెంద్రన్న. పెద్దోడికి పగటమ్మతోనూ, చిన్నోడికి రెయ్యమ్మతోనూ వైభోగంగా పెండ్లి చేసినాను. ఇప్పుడు వాళ్ళు నా మాట వినటం లేదు. తల్లి అల్లము పెళ్ళాలు బెల్లము అయిపొయినారు. పెళ్ళాల కొంగులు పట్టుకోని తిరగతా లోకాన్ని మరిచినారు.

సమస్త జీవరాశులు ఉనికిని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. వాళ్ళనెలాగైనా లొంగదీసుకోని నీ చెక్రానికి ఆపక్క ఒగర్ని, ఈపక్క ఒగర్ని



ళించాలి'' అనింది రాశింటి దీపం.

* * *

ఉత్తీత సంజీవిని పుల్లతో గుడ్డుని పగలగొట్టి కుమ్మరోడ్ని పుట్టించింది.

వాడు పుడతానే ఉత్తీత కాళ్ళకి మొక్కి,

''నన్ను ఎందుకు పుట్టించినావు? నేను ఏం పని చెయ్యాలి?'' అని అడిగినాడు.

''నీకంటె ముందు రైతు పుట్టినాడు. ఆ రైతు కూడు వొండుకునే దానికి కుండలు కావల్ల. నీళ్ళు తెచ్చుకునేదానికి, తెచ్చిన నీళ్ళు పోసిపెట్టుకునేదానికి కడవ, నీళ్ళ తొట్టి కావల్ల. వొడ్లు పోసి పెట్టుకునే దానికి కాగులు కావల్ల. పెరుగు చిలికేదానికి దుత్త కావల్ల. వీటన్నింటినీ చెక్రంమిండ నువ్వు అరువు చేసి ఇస్తే రైతు పండించిన పంటలో నీకు ఒక భాగం పంచుతాడు. ఇట్లా నువ్వు, నీ పెళ్ళాం వొళ్ళొంచి కష్టం చేసుకుని సుఖంగా బతుక్కోండి'' అని చెప్పింది ఉత్తీత.

''సరే... నువ్వు చెప్పినట్టే కుండలు చేసి బతుక్కుంటాను. కుండలు చెయ్యాలంటే కుమ్మరి చెక్రం కావల్లగదా! ఎట్లా?'' అన్నేడు కుమ్మరోడు.

''ఎట్లంటే...? అడవిలోకి పొయ్యి ఒగ చెట్టు నరుక్కో, కుమ్మరి చెక్రాన్ని అరువు చేసుకో. నిన్ను పుట్టించింది గాకుండా, నువ్వు ఎట్లా బతకాలో చెప్పింది గాకుండా, నీ ఆకులోకి అన్నీ నేనే సమకూర్చాలంటే ఎట్లా? నేను నారు పోసినాను. నువ్వు నీరు పోసుకో. పో... పొయ్యి బతుక్కోపో'' అని

వేలాడకట్టుకో. నువ్వు చెక్రాన్ని తిప్పుతా వుంటే, వాళ్ళు చెక్రంతోపాటు గిరగిరా తిరగతా వుంటారు. ఋతువులు గూడా ఒకదాని వెంట ఒకటి వచ్చి పోతా వుంటాయి'' అని చెప్పింది ఆకాశమ్మ.

''సరే.. నువ్వు చెప్పినట్టే చేస్తాను'' అని చెప్పి గొడ్డలి బుజానేసుకోని నేరుగా సూర్యచెంద్రుల దెగ్గిరికి పొయినాడు.

గొడ్డలి పట్టుకోని వస్తావుండే కుమ్మరోడ్ని చూసి భయపడి తలుపు చాటున దాక్కోని, పెళ్ళాలని ముందుకు తోసినారు సూర్యచెంద్రులు.

''మీరేనా పగటమ్మ, రెయ్యమ్మ? సూర్యచెంద్రులెక్కడ?'' అని గద్దించినాడు కుమ్మరోడు.

''ఎవురు నువ్వు? మా మొగుళ్లతో నీకేం పని?'' అని అడిగింది పగటమ్మ.

''నేను కుమ్మరోడ్ని. మీ మొగుళ్ళని పిలుచుకోని పొయ్యేదానికి వచ్చినాను'' అన్నేడు.

''వాళ్ళు రారు'' అనింది వయ్యారాలు పోతా రెయ్యమ్మ.

''ఎందుకు రారు? సమస్త జీవరాశులు ఆకలితో అల్లాడిపోతా వుండాయి. వాటికి బువ్వ ఎవురు పెడతారు?'' అన్నేడు కుమ్మరోడు.

''మా మొగుళ్ళకి ఇంగేం పనిలేదా? సమస్త జీవరాశులకి బువ్వ పెట్టేపనేనా? మాకు సంసారాలు లేవా? మేము బతకొద్దా? పో... పోవయ్యా భలే చెప్పొచ్చినావు'' అని కసురుకునింది పగటమ్మ.

ఆ మాటతో కుమ్మరోడికి భలే కోపం వచ్చింది. గొడ్డలి తీసుకోని వాళ్ళని నరికేదానికి పొయినాడు. ఇంతలో తలుపు చాటునుంచి వచ్చి కుమ్మరోడి కాళ్ళమింద పడినారు సూర్యచెంద్రులు.

''మీ... మీ అందాలతో మిడిసిపడతా వుండారు గదా! మొగుళ్ళని కొంగున కట్టేసుకుని కన్నుపేగుని కాలస్తా వుండారు గదా! నువ్వు సూర్యుడ్ని ముట్టుకుంటానే మలమలా మాడి చస్తావు. నువ్వు చంద్రుడ్ని ముట్టుకుంటానే గుడ్డిదానివై చీకట్లో అల్లాడతావు'' అని పగటమ్మని, రెయ్యమ్మని శపించినాడు కుమ్మరోడు.

''స్వామీ... మా తప్పుల్ని క్షమించు'' అని వాళ్ళిద్దరు కుమ్మరోడి కాళ్ళమింద పడినారు.

''చేసిన తప్పుకి శిక్ష అనుభగించక తప్పదు. లెయ్యండి... లేసి ఇకనైనా గుట్టుగా, గురుత్తరంగా కాపరం చేసుకోండి'' అని చెప్పి సూర్యచెంద్రులను వెంటపెట్టుకోని వచ్చినాడు కుమ్మరోడు.

ఆకాశమ్మ బిడ్డల్ని చూసుకోని భలే సంతోసపడి పొయింది.

కొర్రురాజుకి (ఇంద్రధనస్సుకి) ఏడుగురు కూతుళ్ళు. వాళ్ళు ఎప్పుడు చూసినా ఏడు రంగుల పూలని తల్లో పెట్టుకోని వుంటారు. వాళ్ళని పెళ్ళి చేసుకున్నేడు సూరన్న.

''అమా... అమా.. అన్నకు ఏడుగురు పెళ్ళాలా? మరి ... నాకు మా?'' అని చిన్న పిలగాడి మాదిరి మూతి పెట్టినాడు చెంద్రన్న.

''అన్నకి ఏడుగురే. నీకు వేలమంది పెళ్ళాలు. రాత్తిరిపూట మిలమిలా మెరిసే చుక్కలందరు నీ పెళ్ళాలే! నీకేం నాయన నువ్వు చుక్కల్లో చెంద్రుడివి! '' అని ముదిగారాలు పోతా చిన్నకొడుకుని ముద్దుపెట్టుకునింది ఆకాశమ్మ.

కుమ్మరోడు పొయ్యి చెక్రాన్ని అరువు చేసుకోని వచ్చినాడు. ఆపక్క సూర్యుడ్ని, ఈపక్క చంద్రుడ్ని వేలాడకట్టినాడు. బంకమన్నుని మెత్తగా తొక్కి ముద్దలు చేసి, చెక్రాన్ని గిరగిరా తిప్పుతా కుండలు చేస్తా వుంటే సూర్యచెంద్రులు గూడా గిరగిరా తిరగతా వుండారు.

ఋతువులు ఒకదాని వెంట ఒకటి వచ్చిపోతా వుండాయి...

ఒగరోజు రైతు వచ్చినాడు.

''యోవ్ కుమ్మరాయన.. నన్ను, నా పెళ్ళాన్ని దేవుడు పుట్టించినాడు. మా కాపరానికి కుండలు కావల్ల. అరువు చేసి ఇవ్వు'' అని అడిగినాడు రైతు.

''సముద్రాన్ని ఈదొచ్చు. సంసారాన్ని ఈదడం చానా కష్టం. కష్టాలు కన్నీళ్ళనే అలలు విరుచుకుపడతాయి. ధైర్యంగా ఎదురీదాలి. అగాధమైన జలనిధిలో ఆణిముత్యాలుంటాయి. సోదించి సాధించాలి'' అని చెప్పి చెక్రాన్ని గిరగిరా తిప్పి కాపరానికి కావల్సిన కుండలు అరువుచేసి ఇచ్చినాడు కుమ్మరోడు.

ఋతువులు ఒకదాని వెంట ఒకటి వచ్చిపోతా వుండాయి.

## విశాలమైన భుజాలిష్టం

'' నాదృష్టిలో సెక్సీ విమెన్ అంటే రేఖానే. ఆమె గ్లామర్, ఆత్మవిశ్వాసం సింప్లీ సుపర్బ్. ఆమె రెచ్చగొట్టేలా వుండకపోయినా చాలా సెక్సీగా వుంటుంది. ఏ స్త్రీలోనైనా ఆమె తెలివితేటలు, ఆత్మవిశ్వాసంలో సెక్సప్పీల్ వుంటుంది. అందరూ అనుకుంటున్నట్టు శరీరంలో కాదు సెక్స్‌వల్ల రిలేషన్ బలంగా వుంటుంది. నాకు మగవాళ్లల్లో విశాలమైన భుజాలు నచ్చుతాయి. సింప్లిసిటీ వున్న మగవాడంటే మరీ ఇష్టం''

- ఇవీ లారా దత్తా అభిప్రాయాలు.



ఇంగొకరోజు మల్లా రైతు వచ్చినాడు.

''చెందమామకి దీటుగా నాకు కొడుకు పుట్టి నాడు. వాడికి ఎచ్చెచ్చగా నీళ్ళు కాగపెట్టి పొయ్యాలి. ఒక నీళ్ళకాగు అరువు చేసి ఇవ్వు'' అని అడిగినాడు రైతు.

''నేను మన్ను పిసికి కుండలు చేస్తాను. దేవుడు అదే మన్ను పిసికి బొమ్మను చేసి ఊపిరి పోస్తాడు. అంతేగదా తేడా!'' అని చెప్పి చెక్రాన్ని గిరగిరా తిప్పి నీళ్ళకాగుని అరువు చేసి ఇచ్చినాడు కుమ్మరోడు.

ఋతువులు ఒకదానివెంట ఒకటి వచ్చి పోతా వుండాయి.

కొన్నాళ్ళకి మల్లా రైతు వచ్చినాడు.

''నా కొడుకుకి ఆరోనెల అన్నప్రాసన చెయ్యాలి. పరవాణ్ణం వండేదానికి ఒక సట్టిని అరువుచేసి ఇవ్వు'' అని అడిగినాడు రైతు.

''దేవుడు బతుకుని రుచి చూపిస్తా వుండాడు. ఇంగగదా వుండేది అసలు కత'' అని నవ్వుకుంటా చెక్రాన్ని గిరగిరా తిప్పి పరవాణ్ణం వండుకునేదానికి సట్టిని అరువుచేసి ఇచ్చినాడు కుమ్మరోడు.

ఋతువులు ఒకదాని వెంట ఒకటి వచ్చిపోతా వుండాయి.

మల్లా కొన్నాళ్ళకి రైతు వచ్చినాడు.

''నా కొడుకు చేత అక్షరాలు దిద్దించాలి. ఒగ పలక అరువు చేసి ఇవ్వు'' అని అడిగినాడు రైతు.

అక్షరాలు దిద్దడమంటే బతుకుని దిద్దుకోవ డమే గదా! మంచి పలక చేసిస్తానుండు'' అని చెప్పి చెక్రాన్ని గిరగిరా తిప్పి ఒక పలక అరువుచేసి ఇచ్చి నాడు కుమ్మరోడు.

> **కూడు వండుకునేదానికి కుండ కావాలి. పిండాకూడు వండుకునేదానికి కుండ కావాలి. మట్టినుంచి వచ్చిన కుండ మట్టి పాలు అవబోతా వుండాది. చావు పుట్టుకలు కావడి కుండలు గదా!**

ఋతువులు ఒకదాని వెంట ఒకటి వచ్చిపోతా వుండాయి.

చాన్నాళ్ళ తర్వాత గెసపోసుకుంటా రైతు వచ్చి నాడు.

''నా కొడుకుకి పెళ్ళి చేస్తా వుండాను. ఆరివేణి కుండలు కావాలి. అరువు చేసి ఇవ్వు'' అని అడిగి నాడు రైతు.

''పెళ్లంటే నూరేళ్ళ పంటగదా!'' అని చెప్పి చెక్రాన్ని గిరగిరా తిప్పి ఆరివేణి కుండలు అరువు చేసి ఇచ్చినాడు కుమ్మరోడు.

ఋతువులు ఒకదాని వెంట ఒకటి వచ్చిపోతా వుండాయి.

కొన్నాళ్ళకి మల్లా రైతు వచ్చినాడు. వగిసి మింద పడింది. నడుము వొంగి చేతిలోకి వూతకట్టి వచ్చింది.

''నాకు మనవళ్ళు, మనవరాళ్ళు పుట్టినారు. వాళ్ళు ఆడుకునేదానికి రకరకాల బొమ్మలు కావాలి. అరువు చేసి ఇవ్వు'' అని అడిగినాడు రైతు.

''బతుకాట ఆడీ ఆడీ అలసిపోయినట్టున్నావు. నీ మనవళ్ళకి బొమ్మలు చేసి ఇస్తాను. నీకు దేవుని బొమ్మని చేసి ఇస్తాను'' అని చెప్పి చెక్రాన్ని గిరగిరా తిప్పి బొమ్మలు అరువు చేసి ఇచ్చినాడు.

ఋతువులు ఒకదాని వెంట ఒకటి వచ్చిపోతా వుండాయి.

కొన్నేళ్ళు గడిచిపోయినాయి.


ఈసారి రైతు రాలేదు. రైతు కొడుకు వచ్చి నాడు. ''మా నాయన సచ్చిపోయినాడు. పిండా కూడు వండేదానికి సట్టి కావాలి. అరువు చేసివ్వు'' అని దిగులుగా ముఖంపెట్టినాడు రైతు కొడుకు.

''కూడు వండుకునేదానికి కుండ కావాలి. పిండాకూడు వండుకునేదానికి కుండ కావాలి. మట్టినుంచి వచ్చిన కుండ మట్టిపాలు అవబోతా వుండాది. చావు పుట్టుకలు కావడి కుండలు గదా!'' అని చెప్పి చెక్రాన్ని గిరగిరా తిప్పి సట్టిని అరువుచేసి ఇచ్చినాడు కుమ్మరోడు.

కుమ్మరోడు చెక్రాన్ని గిరగిరా తిప్పుతానే వున్నాడు.

ఋతువులు ఒకదాని వెంట ఒకటి వచ్చిపో తానే వుండాయి.

అని కత చెప్పింది కుమ్మరింటి దీపం. ★



## ఆర్ట్ సినిమాలో ప్రకాష్

రాఘవేంద్రరావుగారి అబ్బాయి ప్రకాష్ గుర్తు న్నాడు కదా? ఉషాకిరణ్ వాళ్లు తీసిన నువ్వే...సిని మాలో హీరో. సుహాసిని తొలి చిత్రం మౌనగీతం తీసిన మహేంద్ర కుమారుడు జాన్ మహేంద్ర దర్శక త్వంలో వచ్చిందా సినిమా. కానీ బాగా ఆడలేదు. ప్రకాష్‌కి ఇప్పుడు అపూర్వమైన చాన్స్ వచ్చింది. కొత్త తరం సినిమాలు తీయడంలో దిట్ట అయిన మహేష్ దత్తానీ తీసిన మార్నింగ్ రాగాలో అతను హీరో. పెరి జాద్ జోరాబియన్, షబనా ఆజ్మి ముఖ్యపాత్రధా రులు. సినిమా ఇలా అయ్యా అవగానే మాన్‌హీరె మ్-హీడెల్‌బర్గ్ చలన చిత్రోత్సవానికి అధికార ఎంట్రీగా వెళ్లింది. దత్తానీ నాటకాలంటే నవ్య సినిమా దర్శకులంతా బాగా ఆసక్తి చూపిస్తారు. పామెలా రూక్స్ వంటి చాలా మంది డైరెక్టర్లు అతని నాటకా లను సినిమాలుగా మలిచారు.